TGTEL/25/A3750


... నిజమే ...

# నిజాయితి

https://nijamenijayathi.com తెలుగు దిన పత్రిక

ఎడిటర్ : బొడ్డుపల్లి మల్లయ్య   సంపుటి 1  సంచిక 03   ప్రింటర్ : గుండూర్ శ్యామ్ . బుధవారం 19 నవంబర్ 2025   వెల 4:00

"నిజాయితి" ఒక ముఖ్యమైన నైతిక లక్షణం ఇది విశ్వసనీయత, విధేయత మరియు సమగ్రతను పెంచుతుంది.






- తెలంగాణ ప్రాజెక్టులకు త్వరగా అనుమతులు మంజూరు చేయాలని కోరిన ముఖ్యమంత్రి
- ఎన్నికల సమయంలోనే రాజకీయాలు చేయాలన్న రేవంత్ రెడ్డి
- ఆర్థికంగా ఎదిగిన దేశంగా భారత్‌ను అభివృద్ధి చేసేందుకు కేంద్రం కృషి చేస్తోందన్న సీఎం

**నిజాయితి, హైదరాబాద్ :**
దేశానికి పెద్దన్నగా ఉన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహకరిస్తే అన్ని రాష్ట్రాలు అభివృద్ధి చెందుతాయని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని హోటల్ ఐటీసీ కోహినూర్‌లో నైరుతి రాష్ట్రాల పట్టణాభివృద్ధి మంత్రుల ప్రాంతీయ సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించిన ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వం త్వరగా అనుమతులు మంజూరు చేయాలని కోరారు.

ప్రాజెక్టులకు వేగంగా అనుమతులు లభిస్తే హైదరాబాద్ అభివృద్ధి చెందుతుందని, తద్వారా దేశ ఆర్థిక వ్యవస్థలో మరింత కీలకమవుతుందని అన్నారు. హైదరాబాద్‌ను అభివృద్ధి చేయడంతో పాటు ఇక్కడ మరో కొత్త నగరాన్ని నిర్మించాలని చూస్తున్నామని ముఖ్యమంత్రి వెల్లడించారు. తెలంగాణ రైజింగ్-2047 పేరుతో కొత్త ప్రణాళిక రూపొందించినట్లు చెప్పారు. ఎన్నికల సమయంలోనే రాజకీయాలు చేయాలని, మిగతా సమయాల్లో పరస్పరం సహకారంతో అభివృద్ధిపై దృష్టి సారించాలని అన్నారు.

ప్రపంచంలోనే ఆర్థికంగా ఎదిగిన దేశంగా భారత్‌ను అభివృద్ధి చేసేందుకు మోదీ నేతృత్వంలోని కేంద్రం కృషి చేస్తోందని, ఈ క్రమంలో కేంద్రం నిర్దేశించుకున్న లక్ష్యాల్లో తెలంగాణ కూడా భాగమవుతుందని అన్నారు. రాష్ట్రాలకు కేంద్రం సహకరిస్తే దేశాభివృద్ధి మరింత వేగవంతమవుతుందని అన్నారు. కేంద్రం 30 ట్రిలియన్ డాలర్ల ఎకానమీని నిర్దేశించుకుందని, అందులో తెలంగాణ వాటా 10 శాతంగా ఉండాలని భావిస్తున్నట్లు చెప్పారు.

జీడీపీలో ప్రధానంగా 5 మెట్రోపాలిటన్ నగరాలైన ఢిల్లీ, ముంబై, బెంగళూరు, చెన్నై, హైదరాబాద్ దేశానికి ఎంతో కీలకంగా ఉన్నాయని అన్నారు. హైదరాబాద్ మెట్రో రైలు, ఆర్ఆర్ఆర్, మూసీ అభివృద్ధికి కేంద్రం సహకారం ఉండాలని కోరారు. మోదీ గుజరాత్ మోడల్ రూపొందించినట్లే తాము తెలంగాణ మోడల్ తీసుకువచ్చామని, కాబట్టి తన రాష్ట్రానికి ఇచ్చిన సహకారం తమకూ ఇవ్వాలని అన్నారు. మోదీ సబర్మతి ప్రక్షాళన చేసినట్లుగా తాము మూసీని చేస్తున్నామని అన్నారు.

## డిజిటల్ తెలంగాణ.. వాట్సాప్‌లోనే 'మీ సేవ'లు




**నిజాయితి, హైదరాబాద్ :**
ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత చాలా సేవలను వాట్సాప్ ద్వారా అందిస్తోంది. ఫిర్యాదులు, దరఖాస్తులు వాట్సాప్ ద్వారా చేసుకునే అవకాశం కల్పించింది. ప్రభుత్వ సేవలు చాలా వరకు వాటా?స్‌ప్‌లో అందుతున్నాయి. తిరుమల సేవల కూడా వాట్సాప్‌లో అందుబాటులోకి వచ్చాయి. ఇక ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు మరింత చేరువ కావాలనే లక్ష్యంతో 'మీ సేవ' సేవలను ఆధునికరించడంలో కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై పౌరులు మీ సేవ సెంటర్లకు పదేపదే వెళ్లకుండానే వాట్సాప్ ద్వారా దరఖాస్తుల స్థితి, సర్టిఫికేట్లను నేరుగా చెక్ చేసుకోవచ్చు. ఈ ఆధునిక వ్యవస్థను ప్రభుత్వం మంగళవారం(నవంబర్ 18న) అధికారికంగా ప్రారంభించనుంది.

**చాట్ ద్వారా సేవలు..**
ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది పౌరులు వివిధ ప్రభుత్వ ధ్రువపత్రాల కోసం మీ సేవ కేంద్రాలను ఉపయోగిస్తున్నారు. ఇందులో జనన, మరణ, ఆదాయ, కులం, నివాస సర్టిఫికెట్లు, పింఛన్లు, లైసెన్సులు వంటి పత్రాలు ఉంటాయి. అయితే ముందుగా దరఖాస్తు చేసి, వాటి స్థితి తెలుసుకోవడానికి మళ్లీ కేంద్రానికే వెళ్లడం సాధారణం. ఇప్పుడు అదే సమాచారం వాట్సాప్ సందేశం రూపంలో నేరుగా పౌరుల మొబైల్‌కి చేరుతుంది. ఎప్పుడు దరఖాస్తు అప్రూవ్ అయ్యింది, ఏ స్థితిలో ఉంది, అధికారులు తిరస్కరించారా అనే వివరాలన్నీ ఒక్క సందేశంతో అందుతాయి.

**సర్టిఫికేట్ కూడా వాట్సాప్‌లోనే..**
దరఖాస్తు ఆమోదం పొందిన వెంటనే సర్టిఫికేట్ లింక్ వాట్సాప్‌లో వస్తుంది. పౌరులు ఆ లింక్ ద్వారా డాక్యుమెంట్‌ను డౌన్‌లోడ్ చేసుకొని ప్రింట్ చేసుకోవచ్చు. ఈ విధానం ద్వారా మీ సేవ సెంటర్లపై ఒత్తిడి గణనీయంగా తగ్గుతుందని అధికారులు చెబుతున్నారు. పౌర సేవలను వాట్సాప్ ద్వారా అందించడం వల్ల ప్రజలకు సమయం, ప్రయాణ వ్యయం ఆదా అవుతాయి. అదనంగా అధికారులకు కూడా పని సులభం అవుతుంది. దరఖాస్తు స్థితి రియల్‌టైమ్‌లో కనబడటంతో అవినీతి అవకాశాలు తగ్గిపోతాయని భావిస్తున్నారు. ఇది రాష్ట్రంలో డిజిటల్ గవర్నెన్స్‌కు కొత్త ప్రమాణంగా నిలుస్తుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

**ప్రజల చేతుల్లో ప్రభుత్వం..**
ఈ సౌకర్యాన్ని తెలంగాణ ఐటీ, సేవలు శాఖ రూపొందించింది. సేవలు మొబైల్ ఆధారితంగా అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఇప్పటికే 'తీ%-%హబ్', 'తీ%-%వర్క్స్', 'తీ%-%వాలెట్' వంటి పథకాలను విజయవంతంగా నడుపుతోంది. వాట్సాప్ మీ సేవ అందించడంతో ప్రజల చేతుల్లో ప్రభుత్వం అనే నినాదం మరో అడుగు ముందుకేసినట్లవుతోంది. సాంకేతికతను పాలనలో వినియోగించడం తెలంగాణ ప్రభుత్వానికి కొత్త విషయం కాదు. అయితే వాట్సాప్ వేదికగా ప్రభుత్వ సర్టిఫికెట్ల డెలివరీ ప్రారంభం కావడం దేశవ్యాప్తంగా అందరికీ ఆదర్శంగా మారే అవకాశం ఉంది.

### ఉపాధ్యాయుల కోసం పాఠశాలకు తాళం
## రహదారిపై ధర్నా



**నిజాయితి, నాగర్‌కర్నూల్ :**
పదరమండలం ఇప్పలపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయులను మండల విద్యాశాఖాధికారి కావాలని పని సర్దుబాటు మరియు సమీప దూరం అనే నెపంతో స్థానిక ఉపాధ్యాయులను ఇతర గ్రామాలకు పంపించడాన్ని తెలుసుకున్న పాఠశాలలో చదువుతున్న పిల్లల తల్లిదండ్రులు, బాలల హక్కుల పరిరక్షణ వేదిక సభ్యులు పాఠశాలకు తాళాలు వేసి, గ్రామంలోని గ్రామ పంచాయతీ ఆవరణంలో తిరిగి ఉపాధ్యాయులను నియమించాలని ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది, ఇట్టి కార్యక్రమంలో పిల్లల తల్లిదండ్రులు మాట్లాడుతూ ఇప్పలపల్లి %ఽ% గానుగుపెంట గ్రామాలకు కలిపి ఒకే పాఠశాల ఉన్నదని, పిల్లల సంఖ్య 110 మందికి గాను 7 మంది ఉపాధ్యాయులు వారిలో ముగ్గురు ఎస్ఏలు లు, నలుగురు ఎస్‌జిటిలు గతంలో నలుగురు ఎస్‌జిటిలలో ఒక విద్యా సంబంధిత సెలవులో ఉండగా ఒకరిని రెండు నెలల క్రితం పని సర్దుబాటు అనే నెపంతో మద్దిమడుగు గ్రామానికి పంపించారు, ప్రస్తుతం అదే సాకుతో మరో ఉపాధ్యాయురాలిని, మారడుగు గ్రామానికి పంపించారు, మిగిలిన ఒక్క ఎస్‌జిటి అనారోగ్య సంబంధించిన సెలవుపై ఉండగా ఇట్టి విషయాన్ని గమనించిన పిల్లల తల్లిదండ్రులు ఎంఈఓ గారికి గతంలోను, ప్రస్తుతం ఎన్ని అర్జీలు, ఫోన్లు చేసినా పెడ చెవిన పెట్టడం, అసలు తల్లిదండ్రులను పాఠశాలకు తరుచుగా ఎందుకు రాణిస్తున్నారని ఉపాధ్యాయులను భయపెట్టడం వంటివి చేయడం చూసి చేసేదేమి లేక ఆలోచించి పాఠశాలకు తాళాలు వేసి, ధర్నా కార్యక్రమం చేయడం జరిగింది. ప్రస్తుతం ప్రభుత్వ ప్రవేశం పెట్టిన ముఖ ఆధారిత హాజరు (ఎఫ్ఆర్ఎస్) ఉన్నందున ప్రస్తుతం వ్యవసాయ పనుల కారణంగా పిల్లలను తల్లిదండ్రులు పత్తి తీత పనులకు తీసుకెళ్ళడం మూలంగా హాజరు శాతం తగ్గిందని,గతంలో పని సర్దుబాటు అనే నెపంతోనే ఇలాంటివి అనగా మండలంలోని పిల్లలు తక్కువ ఉండి, ఉపాధ్యాయులు ఎక్కువ ఉన్న పాఠశాలల నుండి సర్దుబాటు చేయకుండా కేవలం మారుమూల గ్రామమైన ఇప్పలపల్లి విషయంలోనే కావాలని,కక్ష సాధింపు చర్యగా ఇలా చేస్తున్న ఎంఈఓ పై తగు చర్యలు తీసుకుని పిల్లలకు సరిపడా ఉపాధ్యాయులను నియమించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేస్తూ ఇట్టి కార్యక్రమం చేయడం జరిగింది, ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ఎస్ఎంసి చైర్మన్,పిల్లల తల్లిదండ్రులు, బాలల హక్కుల పరిరక్షణ వేదిక సభ్యులు, పిల్లలు, గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

# మావోయిస్టు అగ్రనేత హిడ్మా మృతి
## హిడ్మాతో పాటు ఆయన భార్య హేమ మరో ఆరుగురు మృతి

- దండకారణ్యం స్పెషల్ జోనల్ కార్యదర్శిగా హిడ్మా..
- మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడుగా కూడా సేవలు
- పీఎల్‌జీఏ ప్లాటూన్-1 కమాండర్‌గా పనిచేశారు.
- గెరిల్లా దాడులకు వ్యూహకర్తగా ఆయకు పేరు
- హిడ్మాపై రూ.కోటికి పైగా .. రివార్డు..
- ఆయన భార్యపై రూ.50 లక్షలకు పైగా రివార్డు..





**నిజాయితి, హైదరాబాద్ :**
మావోయిస్టులకు మరో భారీ దెబ్బ తగిలింది... కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్‌లో ఇప్పటికే ఎంతో మంది మావోయిస్టులు ప్రాణాలు కోల్పోయారు. కీలక నేతలుసైతం హతమయ్యారు. మరో వైపున పెద్ద ఎత్తున మావోయిస్టులు లొంగిపోయారు. ఈ సమయంలో కీలక నేతగా ఉన్న హిడ్మా కూడా లొంగిపోతారా ... అనే చర్చ జరిగింది. .. అయితే అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం దగ్గర జరిగిన ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు అగ్రనేత హిడ్మా మృతి చెందారు... హిడ్మాతో పాటు ఆయన భార్య హేమ కూడా ప్రాణాలు విడిచారు. ఇప్పటి వరకు అందుతున్న సమాచారం ప్రకారం ఈ రోజు జరిగిన ఎన్‌కౌంటర్‌లో హిడ్మా అతని భార్య హేమతో సహా ఆరుగురు మావోయిస్టులు మృతి చెందారు... దేశంలో అత్యంత ప్రమాదకర మావోయిస్టు నేతల్లో ఒకరిగా పరిగనించే వారిలో మడావి హిడ్మా అలియాస్ హిడ్యా అలియాస్ సంతోష్ కీలకంగా ఉన్నారు. ఆయుధాలు అప్పగించి ఆయన త్వరలోనే చర్చ వేగంగా సాగుతూ వచ్చింది. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్- తెలంగాణ బలగాలు సంయుక్తంగా చేపట్టిన ఆపరేషన్‌లో హిడ్మా ప్రాణాలు కోల్పోయారు. .. ఆయన భార్య హేమతో పాటు ... ఆయనకు సెక్యూరిటీగా ఉన్న మరో నలుగురు కూడా ప్రాణాలు విడిచారని సమాచారం... అయితే దండకారణ్యం స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శిగా న్నారు. హిడ్మా... మావోయిస్టుల కేంద్ర కమిటీ సభ్యుడుగా కూడా సేవలు అందించారు. ఫీఎల్‌జీఏ ప్లాటూన్ %-% 1 కమాండర్‌గా పనిచేశారు... గెరిల్లా దాడులకు వ్యూహకర్తగా ఆయనకు పేరు.

హిడ్మా నాయకత్వంలోనే గతంలో భద్రతా బలగాలపై ఎన్నో దాడులు జరిగాయి. చత్తీస్‌గడ్‌లోని సుక్మా జిల్లా పూవర్తి గ్రామానికి చెందిన హిడ్మా స్థానిక మళ్లా , నిషాద్ వర్గాల వారిని వందలాదిగా మావోయిస్టు విభాగంలో చేర్పించి వారికి ఆయుధ శిక్షణలు ఇచ్చి ఫీఎల్‌జీఏలో నియమించారని చెబుతారు. చాలా సార్లు ముట్టడించినా కూడా మిడ్మా తప్పించుకుని అడవుల్లో మయమవడం అతని ప్రత్యేకత. మావోయిస్టు పార్టీలో భారీ గెరిల్లా దాడుల వ్యూహకర్తగా హిడ్మాకు పేరుంది. 25 ఏళ్ల క్రితం అజ్ఞాతంలోకి వెళ్లారు హిడ్మా... హందీ, గోండు, తెలుగు, కోయ, బెంగాలీ భాషల్లో ఆయనకు పట్టుంది. అంతేకాదు హిడ్మా దళానికి అత్యంత శక్తివంతమైన ళంగా పేరుంది. భారీ దాడుల్లో స్వయంగా పాల్గొంటూ కేంద్ర బలగాలకు మోస్ట్ వాంటెడ్‌గా మారిపోయారు... ఎన్నోసార్లు భద్రతా బలగాల నుండి హిడ్మా తప్పించుకున్నారు... ఇప్పరికైనా ఇంటికిరా బిడ్డా అంటూ ఇటీవలే హిడ్మాను వేడుకుంది ఆయన తల్లి... వారం క్రితం ఛత్తీస్‌గడ్ హెూంమంత్రి హిడ్మా తల్లిని కలిశారు. అయితే ఇప్పుడు మిడ్మా ఎన్‌కౌంటర్‌లో మృతి చెందిన సంఘటనను మావోయిస్టు పార్టీకి కోలుకోలేని దెబ్బడగా విశ్లేషకులు అంచనా వేస్తున్నారు..

మావోయిస్టు నాయకులు సోనూ, ఆశన్న లొంగిపోవడం, ఆపరేషన్ వత్తిడి పెరగడం, అడవుల్లో మావోయిస్టుల సంఖ్య బలహీనమవ్వడంతో పాటు అంతకు ముందే ఫిబ్రవరిలో తన కూతురు కేషా పార్టీని వీడి పోలీసుల ముందు లొంగి పోవడం తదతర అంశాల కారణంగా హిడ్మా నిర్ణయాలను ప్రభావితం చేసే అవకాశం ఉందని నిఘా వర్గాలు భావించాయి.. కానీ తాను మాత్రం ఉద్యమాన్ని వీడేది లేదని... తుపాకీ వదిలేది లేదనీ హిడ్మా స్పష్టం చేసినట్లు చెబుతారు. అయితే ఏపి %-% తెలంగాణ సరిహద్దుల్లో సమావేశం కోసం మావోయిస్టులు వచ్చినట్లు భద్రతా దళాలు సమాచారం అందుకున్నాయట... మావోయిస్టుల కదలికల నేపథ్యంలో ఉదయం నుంచి పోలీసులు కూంబింగ్ నిర్వహించారు. ఈ క్రమంలోనే అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం వద్ద భద్రతాబలగాలు %-% మావోయిస్టుల మధ్య ఎదురు కాల్పులు జరగగా ... హిడ్మాతో పాటు అతని భార్య హేమ మరో నలుగురు మావోయిస్టులు మృతి చెందినట్లు అధికారులు చెబెతెన్నారు. హిడ్మాపై కోటి రూపాయలకు పైగా రివార్డు ఉండగా ఆయన భార్య హేమపై రూ. 50 లక్షల పైగా రివార్డు ఉంది.

## హిడ్మా తల్లితో కలిసి భోజనం చేసిన ఛత్తీస్ గఢ్ డిప్యూటీ సీఎం

# 8 రోజులకే ఎన్‌కౌంటర్



- ఇటీవలే హిడ్మా తల్లితో ఛత్తీస్‌గఢ్ డిప్యూటీ సీఎం భేటీ
- లొంగిపోవాలని చర్చలు జరిపిన 8 రోజులకె ఎన్‌కౌంటర్
- సంయుక్త బలగాల కాల్పుల్లో హిడ్మా హతం
- హిడ్మా భార్య రాజె సహా మరో నలుగురు మావోయిస్టులు మృతి
- ఆపరే షవివరాలు వెల్లడించిన ఏపీ ఇంటెలిజెన్స్ చీఫ్

**నిజాయితీ, హైదరాబాద్ :**
మావోయిస్టు అగ్రనేత మడ్వి హిడ్మా ఏపీలో జరిగిన భారీ ఎన్ కౌంటర్ ల మరణించడం తెలిసిందే. ఇటీవల హిడ్మాను లొంగిపోవాలని కోరుతూ ఛత్తీస్‌గఢ్ డిప్యూటీ ముఖ్యమంత్రి విజయ్ శర్మ స్వయంగా ఆయన తల్లితో కలిసి భోజనం చేసిన సరిగ్గా 8 రోజులకే, భద్రతా బలగాల చేతిలో హిడ్మా హతమయ్యాడు. మావోయిస్టు ఉద్యమానికి ఇది గట్టి ఎదురుదెబ్బ.

ఆంధ్ర-ఒడిశా సరిహద్దు (ఏవోబీ)లోని అల్లూరి సీతారామరాజు జిల్లా, మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో మంగళవారం ఉదయం 6:30 నుంచి 7:00 గంటల మధ్య భద్రతా బలగాలకు, మావోయిస్టులకు మధ్య భీకరమైన ఎదురు కాల్పులు జరిగాయి. ఈ ఆపరేషన్‌లో మోస్ట్ వాంటెడ్ మావోయిస్టు, సెంట్రల్ కమిటీ సభ్యుడు మడ్వి హిడ్మా, అతని భార్య రాజే, నలుగురు గన్‌మన్‌లు మృతి చెందినట్లు ఆంధ్రప్రదేశ్ ఇంటెలిజెన్స్ అదనపు డీజీ మహేశ్ చంద్ర లడ్డా మీడియాకు వెల్లడించారు.

ఈ ఎన్‌కౌంటర్‌కు కేవలం 8 రోజుల ముందు, అంటే నవంబర్ 10న, ఛత్తీస్‌గఢ్ డిప్యూటీ సీఎం విజయ్ శర్మ మావోయిస్టుల కంచుకోట అయిన సుక్మా జిల్లాలోని పూవర్తి గ్రామానికి భారీ బందోబస్తు నడుమ వెళ్లారు. అక్కడ హిడ్మా తల్లిని కలిసి, ఆమెతో కలిసి భోజనం చేశారు. తన కుమారుడిని లొంగిపోయేలా ఒప్పించాలని ఆయన ఆమెను అభ్యర్థించారు. ఇందుకు హిడ్మా తల్లి కూడా సానుకూలంగా స్పందించి, తన వంతు ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. మరోవైపు నిఘా వర్గాలు హిడ్మా కదలికలపై కన్నేసి ఉంచాయి.

ఛత్తీస్‌గఢ్‌లో భద్రతా బలగాల నుంచి తీవ్ర ఒత్తిడి పెరగడంతో, హిడ్మాతో సహా పలువురు అగ్రనేతలు ఆంధ్రప్రదేశ్‌లోకి ప్రవేశించి ఇక్కడ ఉద్యమాన్ని పునరుద్ధరించాలని చూస్తున్నట్లు తమకు పక్కా సమాచారం అందిందని ఏపీ ఇంటెలిజెన్స్ ఏడీజీ మహేశ్ చంద్ర లడ్డా తెలిపారు. గత రెండు రోజులుగా అందిన నిర్దిష్ట సమాచారం ఆధారంగా ఆపరేషన్ నిర్వహించామని, ఈ క్రమంలోనే ఎదురు కాల్పులు జరిగాయని ఆయన వివరించారు. ఎన్‌కౌంటర్ స్థలం నుంచి మరికొందరు మావోయిస్టులు తప్పించుకున్నారని, వారి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. మృతదేహాలను స్వాధీనం చేసుకుని, నిబంధనల ప్రకారం పోస్టుమార్టం నిర్వహిస్తామని వెల్లడించారు.

## విజయవాడలో మావోయిస్టుల కలకలం
## ఒకే భవనంలో 27 మంది నక్సల్స్ అరెస్ట్

- విజయవాడ శివార్లలో మావోయిస్టుల స్థావరం గుర్తింపు
- కేంద్ర, రాష్ట్ర బలగాల జాయింట్ ఆపరేషన్‌లో 27 మంది అరెస్ట్
- అరెస్టయిన వారిలో 12 మంది మహిళలు, నలుగురు కీలక నేతలు
- కూలీల వేషంలో నగరంలోకి ప్రవేశించి భవనాన్ని అద్దెకు తీసుకున్న మావోలు



**నిజాయితీ, హైదరాబాద్ :**
ఆయుధ డంపుల కోసం ముమ్మరంగా కొనసాగుతున్న గాలింపు విజయవాడ నగర శివార్లలో మావోయిస్టుల కదలికలు తీవ్ర కలకలం రేపాయి. అత్యంత పకడ్బందీగా అందిన సమాచారంతో కేంద్ర, రాష్ట్ర బలగాలు సంయుక్తంగా చేపట్టిన భారీ ఆపరేషన్‌లో 27 మంది మావోయిస్టులు పట్టుబడ్డారు. కానూరు కొత్త ఆటోనగర్ ప్రాంతంలోని ఓ భవనాన్ని షెల్టర్‌గా మార్చుకుని కార్యకలాపాలు సాగిస్తున్న వీరిని అదుపులోకి తీసుకున్నారు. ఈ జాయింట్ ఆపరేషన్‌లో కేంద్ర బలగాలతో పాటు ఆక్టోపస్, గ్రేహౌండ్స్ దళాలు పాల్గొన్నాయి. పోలీసు వర్గాల కథనం ప్రకారం, ఛత్తీస్‌గఢ్‌కు చెందిన ఈ మావోయిస్టుల బృందం సుమారు పది రోజుల క్రితం విజయవాడకు చేరుకుంది. తాము కూలీ పనుల కోసం వచ్చామని స్థానికులను నమ్మించి, ఆటోనగర్‌లోని ఓ భవనాన్ని అద్దెకు తీసుకున్నారు. అయితే, వీరి కదలికలపై అనుమానం రావడంతో నిఘా వర్గాలు సమాచారం సేకరించాయి. దీని ఆధారంగా బలగాలు మంగళవారం తెల్లవారు జామున ఆ ప్రాంతాన్ని పూర్తిగా తమ ఆధీనంలోకి తీసుకుని మెరుపు దాడి చేశాయి. ఈ ఆపరేషన్‌లో 12 మంది మహిళలు, నలుగురు కీలక స్థాయి నేతలతో పాటు 11 మంది మిలీషియా సభ్యులు, సానుభూతి పరులను అరెస్ట్ చేసినట్లు అధికారులు ధృవీకరించారు. విచారణలో మావోయిస్టులు నగర శివార్లలో నాలుగు చోట్ల ఆయుధాలు, పేలుడు పదార్థాలతో కూడిన డంప్‌లను ఏర్పాటు చేసినట్లు కీలక సమాచారం లభించింది. దీంతో అప్రమత్తమైన బలగాలు ఆటోనగర్ పరిసర ప్రాంతాల్లో విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టాయి. డంప్‌లను గుర్తించి స్వాధీనం చేసుకునేందుకు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నాయి.మరోవైపు, మావోయిస్టులకు ఆశ్రయం కల్పించిన భవనయజమాని గత నెలన్నరగా విదేశాల్లో ఉన్నట్లు తేలింది. దీంతో భవన వాచ్‌మేన్‌ను అదుపులోకి తీసుకుని పోలీసులు విచారిస్తున్నారు. గ్రామీణ, ఏజెన్సీ ప్రాంతాలకే పరిమితమైన మావోయిస్టులు.. వ్యూహం మార్చి విజయవాడ వంటి కీలక నగరంలో స్థావరం ఏర్పాటు చేసుకోవడం భద్రతా వర్గాలను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. నగరంలో ఉంటూ తమ కార్యకలాపాలను విస్తరించే ప్రణాళికలో భాగంగానే ఇక్కడికి వచ్చి ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ ఘటనతో విజయవాడతో పాటు పరిసర ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు. అరెస్ట్ అయిన వారిని మరింత లోతుగా విచారించి, వారి నెట్‌వర్క్‌ను ఛేదించేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారు.

## సౌదీ ఘటన మృతులకు ఆత్మ శాంతి కలగాలి



**నిజాయితీ, అచ్చంపేట :**
సౌదీ అరేబియా బస్సు ప్రమాదంలో మరణించిన 42 మంది చాలా ఘోరమైన ప్రమాదం చనిపోయిన 42 మంది వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ అల్లాను ప్రార్థిస్తున్నాను తెలంగాణ హైదరాబాద్ ఒకే కుటుంబానికి చెందిన ఒకే కుటుంబానికి చెందిన 18 మంది ఆ కుటుంబంలో ఎవరైనా మిగిలారో లేదో తెలియదు కానీ చాలా బాధాకరం చనిపోయిన 42 మందికి వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ అల్లాను ప్రార్థిస్తున్నాను మహబూబ్ అలీ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు ఐ ఎన్ టి సి తాలూకా అధ్యక్షులు అచ్చంపేట

## ఏసీబీ అధికారులను చూసి పొలాల్లోకి పరుగెత్తిన ఎస్సై!
### మెదక్ జిల్లా టేక్మల్‌లో ఘటన ఒక కేసులో రూ. 40 వేలు లంచం తీసుకుంటుండగా ఘటన



**నిజాయితీ, మెదక్ :**
తెలంగాణ రాష్ట్రం, మెదక్ జిల్లాలోని టేక్మల్‌లో ఒక ఎస్సై లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులకు చిక్కడంతో పొలాల్లోకి పారిపోయాడు. ఒక కేసు విషయంలో ఎస్సై రాజేశ్ లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు దాడి చేశారు. ఏసీబీ అధికారులను చూడగానే ఆందోళనకు గురైన ఎస్సై పక్కనే ఉన్న పొలాల్లోకి పరుగు తీశాడు. ఏసీబీ అధికారులు అతడిని వెంబడించి పట్టుకున్నారు. అనంతరం, అతడిని పోలీస్ స్టేషన్‌కు తరలించి విచారణ చేస్తున్నారు. ఎస్సై రాజేశ్ ఏసీబీకి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడటంతో గ్రామస్థులు పోలీస్ స్టేషన్ ఎదుట టపాసులు కాల్చి సంబరాలు జరుపుతున్నారు.

## పాఠశాల విద్యనే ఉన్నత చదువులకు పునాది,



**నిజాయితీ, బిజినపల్లి :**
ప్రతి విద్యార్థి చదువును ఆస్వాదిస్తూ విద్యలో రాణించాలి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల ఆకస్మికంగా తనిఖీ, చేసిన నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, ఉన్నత చదువులకు పాఠశాల విద్య పునాదిలాంటిదని, ప్రతి విద్యార్థి క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరై తరగతిగది బోధనలను ఆస్వాదిస్తూ విద్యలో రాణించాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. మంగళవారం బిజినపల్లి మండలంలోని మంగనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలను నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లా కలెక్టర్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి గదిలో విద్యార్థులతో మాట్లాడారు %ౌా% సబ్జెక్టుల వారీగా సిలబస్ ఎంతవరకు కొనసాగాయి ప్రస్తుతం ప్రత్యేక తరగతులు ఇలా జరుగుతున్నాయి అనే అంశాలపై కలెక్టర్ ఆరా తీశారు. విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు ప్రతి విద్యార్థికి అన్యాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. రానున్న పదవ తరగతి పరీక్షల్లో 100% ఉత్తీర్ణత సాధించేలా విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరై ఉపాధ్యాయులు బోధించే ప్రతి అంశాన్ని శ్రద్ధగా విని పరీక్షలకు సన్నద్ధం కావాలని కలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు. ప్రతి సబ్జెక్టు ఉపాధ్యాయుడు పాఠ్యాంశాలను పూర్తి చేసి విద్యార్థులకు మెరుగైన ఫలితాలు సాధించేలా కృషి చేయాలని కలెక్టర్ ఉపాధ్యాయుల ఆదేశించారు. విద్యార్థులు 100% పాఠశాలకు ప్రతిరోజు హాజరయ్యేలా ప్రధానోపాధ్యాయుడు ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు. దీర్ఘకాలిక గైర్హాజరు, సబ్జెక్టుల్లో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ ఉపాధ్యాయులను ఈ సందర్భంగా ఆదేశించారు. ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల విద్యా బోధనలను ఉపాధ్యాయులు విద్యార్థుల హాజరు శాతాన్ని కలెక్టర్ సందర్భంగా పరిశీలించారు. మధ్యాహ్న భోజనం నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ విద్యార్థులకు అందజేయాలని ఉపాధ్యాయులకు సూచించారు.
జిల్లా కలెక్టర్ వెంట మండల తహసిల్దార్ మునుద్దీన్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నరసింహ తదితరులు ఉన్నారు.

## జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ సమక్షంలో

# నషా ముక్త్ భారత్ నిర్మాణంకై మరింత పకడ్బంది విధుల నిర్వహణకై పోలీస్ అధికారులు, సిబ్బంది ప్రతిజ్ఞ



**నిజాయితి, నాగర్‌కర్నూల్ :**
మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ ను జిల్లా ఎస్పీ గారి సమక్షంలో అడిషనల్ ఎస్పీ ఎన్ వెంకటేశ్వర్లు గారిచే చేయించిన జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్
ఈరోజు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వము యొక్క ఆదేశాల మేరకు ఆంటి డ్రగ్ అవేర్‌నెస్ ప్రోగ్రాం, నషా ముక్త్ భారత్ అభియాన్ 05 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సంర్భంగా నాగర్‌కర్నూల్ జిల్లా ఎస్పీ ఆఫీసు నందు జిల్లా ఎస్పీ నేతృత్వంలో జిల్లాలోని ఉన్నత పోలీస్ ఆఫీసర్లతో మాదక ద్రవ్యాల నిరోధక 2025 ప్రతిజ్ఞ చేయించడం జరిగింది . ఈ ప్రతిజ్ఞ నాగర్‌కర్నూల్ జిల్లాలో ఉన్న 22 పోలీస్ స్టేషన్లో కూడా విద్యార్థులు మరియు ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ చేయడం జరిగింది, జిల్లా ఎస్పీ ఆఫీసులో నిర్వహించినటువంటి ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ అడిషనల్ ఎస్పీ ఎన్ వెంకటేశ్వర్లు డిసిఆర్బిసిఐ ఉపేందర్ రావు ఎస్‌బి సిఐ కనకయ్య ఆర్ఐ జగన్, ఏవో కృష్ణయ్య సీసీ బాలరాజుతో పాటు నాగర్‌కర్నూల్ జిల్లా ఆర్మ్‌డ్ రిజర్వ్ పోలీస్ సిబ్బందితో పాటు డిపిఓ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# మాదక ద్రవ్యాల వినియోగం సమాజ అభివృద్ధిని, కుటుంబ గౌరవాన్ని కుంటుపరుస్తుంది

## -జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నిజాయితి, నాగర్‌కర్నూల్ :**
మాదక ద్రవ్యాల వినియోగం సమాజానికి కుటుంబానికి వ్యక్తిగత జీవితానికి ఎంతో చేటని, యువత పూర్తి స్థాయి అవగాహన కలిగి ఉండాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు.
డ్రగ్స్ రహిత సమాజం కోసం నిర్వహించిన నషా ముక్తి భారత్ అభియాన్ ముగింపు కార్యక్రమం సందర్భంగా మంగళవారం నాగర్‌కర్నూల్ జిల్లా ప్రభుత్వ మెడికల్ కళాశాలలో జిల్లా విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నషా ముక్త్ భారత్ అభియాన్ ప్రారంభమై ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రానికి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ..... నాగర్‌కర్నూల్ జిల్లాలో గంజాయిని సమూలంగా నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ సహకారం అందించాలన్నారు. జిల్లా కేంద్రంలో డీ అడిక్షన్ సెంటర్ ద్వారా అవగాహన కల్పిస్తూ మత్తు విముక్తికి వైద్యం అందిస్తున్నదన్నారు. ఎక్కడైనా మాదక ద్రవ్యాల బారినపడిన వారు ఉంటే డీ అడిక్షన్ సెంటర్‌కు తరలించాలని కలెక్టర్ సూచించారు. ఒక అప్పుడు పెద్ద నగరాలకే పరిమితమైన మత్తు పదార్థాలు డ్రగ్స్ ప్రస్తుతం గ్రామీణ ప్రాంత విద్యార్థుల జీవితాలను నాశనం చేస్తుందని,మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని, సమాజ హితం తో పాటు కుటుంబ గౌరవాన్ని దృష్టిలో ఉంచుకొని యువత ప్రతి ఒక్కరికి ఆదర్శంగా నిలవాలని కలెక్టర్ సూచించారు. గ్రామీణ అభివృద్ధి సంస్థ జిల్లా ,మండల సమాఖ్యలు, స్వయం సహాయక సంఘాలు, పంచాయతీ సమావేశాలు, ఆశ్రమ పాఠశాలలు, యూత్ గ్రూపులు, సఖీ గ్రూపుల్లో సైతం గంజాయి సాగు, డ్రగ్స్ వినియోగం నిర్మూలించడంపై తీర్మానాలు చేయాలన్నారు. అనంతరం 'డ్రగ్స్ వద్దు బ్రో' అంటూ అందరితో నినాదాలు చేయించి, మాదక ద్రవ్యాల వినియోగానికి వ్యతిరేకంగా కలెక్టర్ అందరితో ప్రతిజ్ఞ చేయించారు.
అవగాహన గోడ పత్రికను ఆవిష్కరించారు.
ఈ కార్యక్రమంలో మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ రమాదేవి, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని రాజేశ్వరి, డిఇఓ రమేష్ కుమార్, పిడి డిఆర్డిఏ చిన్న ఓబులేసు, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ యాదగిరి, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి ఫిరంగి, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి ఉమాపతి వివిధ శాఖల అధికారులు,మాహిళాలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల హక్కులను కాలరాసే 4 లేబర్ కోడ్‌లను కేంద్ర ప్రభుత్వం రద్దు చేయాలి

# కనీస వేతనం 26,000 అమలు చేయాలి

**నిజాయితి, నాగర్‌కర్నూల్ :**
కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లు ను వెంటనే రద్దు చేయాలని కనీస వేతనం 26,000 చెల్లించాలని నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని సిఐటియు కార్యాలయంలో జరిగిన సిఐటియు మండల మహాసభలో ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశాబ్ద కాలం పాటు కార్మికులు పోరాటం చేసి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దు చేస్తూ నాలుగు లేబర్ కోడ్స్ కార్మికులకు వ్యతిరేకంగా తీసుకొచ్చి అమలు చేయడం వల్ల కార్మిక వ్యవస్థ పూర్తిగా విచ్ఛిన్నమవుతుందని ఆయన అన్నారు తెచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ రద్దుచేసి కోడ్స్ 29 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని బిజెపి కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు
బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11 సంవత్సరాలు కావస్తున్న కార్మికులకు ఉద్ధరించింది ఏమీ లేదని కార్మిక వ్యతిరేక విధానాలను తీసుకొస్తూ ఉన్న పరిశ్రమలను మూతవేస్తూ ప్రభుత్వ రంగాలను నిర్వీర్యం చేస్తూ కార్మికులను నిరాశ్రయులుగా చేస్తుందని ఇప్పటికైనా కేంద్రంలో ఉన్న ప్రభుత్వానికి వ్యతిరేకంగా కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా అవలంబిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా కార్మికులు ఐక్యమత్యం తోటి పోరాటం చేయాలని ఆయన పిలుపునిచ్చారు
ఒకపక్క భారత రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసే కుట్రలు కుతంత్రాలు కేంద్ర ప్రభుత్వం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అనేక రంగాల్లో పనిచేస్తున్నటువంటి కార్మికులకు కనీస వేతన చట్టాన్ని అమలు చేసే దిశగా అడుగులు వేయటం లేదని పెరుగుతున్న ధరల కలిగినంగా కనీస వేతన చట్టాన్ని వెంటనే అమలు చేసే విధంగా చర్యలు చేపట్టాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను వారు డిమాండ్ చేశారు. అనేక రంగాల్లో పనిచేస్తున్న కార్మికులచే కనీస వేతన చట్టాన్ని అమలు చేయకుండా కార్మికులచే వెట్టి చాకిరి చేయించుకుంటుందని ఆయన అన్నారు.




సిఐటియు నాగర్ కర్నూల్ మండల మహాసభలో మాట్లాడుతున్న సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు

కార్మికులు అనేక పోరాటాలు చేసి 8 గంటల పని దినాన్ని సాధించుకుంటే కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం 12 గంటలు పనిచేయాలని చట్టాన్ని తీసుకురావడం దుర్మార్గమని 12 గంటలు పని దినం ఉంటే కార్మికులు వారి కుటుంబానికి టైము కూడా ఉండదని పని గంటల రద్దయ్యే వరకు కార్మికులు ఐక్యమత్యంతో పోరాటం చేయాలని అన్నారు. ప్రభుత్వము అనేక రంగాల్లో పని చేస్తున్నటువంటి కార్మికులకు నెలనెలకు జీతాలు ఇవ్వక వాళ్ళ కుటుంబాలు గడవక ఆర్థికంగా చితికి పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా ప్రభుత్వాలు ఇస్తున్న వేతనాలు ప్రతి నెల ఒకటో తారీఖున చెల్లించేటట్లుగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు అనంతరం నూతన మండల కమిటీని ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పొదిల రామయ్య గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు రామకృష్ణ కురుమయ్య శాంతయ్య కృష్ణ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు లక్ష్మి అమీనా శిరీష అంగన్వాడి జిల్లా నాయకురాలు వెంకటమ్మ జయమ్మ టౌన్ హమాలి నాయకుడు రాజు శ్రీనివాసులు మోహన్ వివో ఏల సంఘం జిల్లా కార్యదర్శి వెంకటయ్య ఆటో యూనియన్ జిల్లా నాయకులు వెంకటస్వామి హాస్పిటల్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు రాదా సుభద్ర తదితరులు పాల్గొన్నారు

## హైదరాబాద్ సిటీ పోలీసులకు "ఒక గొప్ప మార్పునకు ఇదే శ్రీకారం" పేరుతో విస్తృత స్థాయి నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాన్ని డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ శ్రీ బి.శివధర్ రెడ్డి గారితో కలిసి ప్రారంభించడం జరిగింది.



**నిజాయతి, హైదరాబాద్ :**
హైదరాబాద్ సిటీ పోలీసులకు "ఒక గొప్ప మార్పునకు ఇదే శ్రీకారం" పేరుతో విస్తృత స్థాయి నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాన్ని డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ శ్రీ బి.శివధర్ రెడ్డి గారితో కలిసి ప్రారంభించడం జరిగింది.
పోలీసు సిబ్బందిలో నైపుణ్యాలను పెంపొందించి, ప్రజలకు మరింత మెరుగైన సేవలను అందించడమే ఈ శిక్షణా కార్యక్రమ ప్రధాన ఉద్దేశం.
కమిషనరేట్ పరిధిలోని మొత్తం 19,488 మందికి దశలవారిగా బుధవారం నుంచి శిక్షణ ఇస్తున్నాం.
హైదరాబాద్ సిటీ పోలీస్ చరిత్రలో అందరికీ ఈ తరహా శిక్షణ కార్యక్రమం నిర్వహించడం ఇదే మొదటిసారి.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ ఆరోగ్య సేవల్లో లోపాలుంటే చర్యలు తప్పవు

**నిజాయితి, హైదరాబాద్ :**
ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ
ఆరోగ్య సేవల్లో లోపాలుంటే చర్యలు తప్పవు,
పీఎచ్‌సీలో రికార్డులు సదుపాయాల పరిశీలన,
కలెక్టర్ బాదావత్ సంతోష్,
జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ బిజినపల్లి మండలంలోని మంగనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రంలో అందిస్తున్న వైద్య సేవలు, సిబ్బంది హాజరు, ఔషధాల లభ్యత, పరిశుభ్రత, రికార్డు నిర్వహణపై కలెక్టర్ వివరంగా పరిశీలించారు.
ఆసుపత్రుల్లో అందిస్తున్న వైద్య సేవలను ప్రత్యక్షంగా పరిశీలించారు. చికిత్స కోసం వచ్చిన రోగులతో కలెక్టర్ మాట్లాడి, వారికి అందుతున్న వైద్య సేవల గురించి వివరాలు తెలుసుకున్నారు. ఆసుపత్రిలోని సదుపాయాలు, సిబ్బంది ప్రవర్తన, వైద్య సేవల నాణ్యతపై అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు.
తనిఖీ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వైద్య సేవల కొరకు వచ్చే ప్రజలకు సకాలంలో మెరుగైన వైద్య సేవలు అందించాలని స్పష్టం చేశారు. వైద్య సిబ్బంది ప్రజల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని, మరియు విధులకు సంబంధించి సమయపాలనను తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు. ప్రజలకు అందించే ఆరోగ్య సేవలు నాణ్యంగా ఉండాలని,



పీఎచ్‌సీల్లో ఎలాంటి నిర్లక్ష్యం జరగరాదని స్పష్టం చేశారు. గర్భిణీ స్త్రీలు, పిల్లలు, వృద్ధులకు ఇవ్వాల్సిన వైద్య సేవలు సమయానికి అందేలా చర్యలు తీసుకోవాలని వైద్య సిబ్బందికి సూచించారు. అత్యవసర మందుల నిల్వ, ల్యాబ్ పరీక్షలు, స్టాఫ్ డ్యూటీ రోస్టర్ వంటి అంశాలను, ఆసుపత్రి ప్రాంగణాన్ని మరియు పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచడంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, తద్వారా రోగులకు మరియు సందర్శకులకు మెరుగైన వాతావరణం లభిస్తుందని కలెక్టర్ సూచించారు. సేవలలో లోపాలు ఏమైనా కనిపిస్తే వెంటనే సరిచేసుకోవాలని, ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని కలెక్టర్ చెప్పారు. స్థానికుల నుంచి ఆరోగ్య కేంద్రం పనితీరుపై అభిప్రాయాలను తెలుసుకొని, అవసరమైన మార్పులు చేయనున్నట్లు తెలిపారు. ఆరోగ్య కేంద్రాల్లో లోపాలు ఉంటే తగిన చర్యలు తప్పకుండా తీసుకుంటామని ఆయన భరోసా ఇచ్చారు.

## పొలంలో ఏ ధాన్యం ఉన్నా కోతులకు భయపడాల్సిన అవసరం లేదు.. ఆ రైతు ఆలోచనకు సలాం కొట్టాల్సిందే..



**నిజాయితి, నిర్మల్ :**
నిర్మల్ జిల్లా దస్తూరాబాద్ లోని మున్యాల్ గ్రామ రైతులు.. ధాన్యం కుప్పలపై కోతుల బెడద తగ్గించడానికి వినూత్నంగా మైకులను ఉపయోగించారు. ఈ మైకుల్లో కుక్కల అరుపులు, మనుషుల శబ్దాలు నిరంతరాయంగా ప్లే చేయడం ద్వారా.. పగటిపూట కోతులు, రాత్రిపూట పందులు పొలాల దగ్గరకు రావడం లేదు. ప్రపంచవ్యాప్తంగా పులి బొమ్మలు, అద్దాలు వంటి పద్ధతులను కూడా కోతులను తరిమేందుకు వాడుతున్నారు. రైతు ఆలోచన ఇతర రైతులను కూడా ఆలోచింపజేసింది. దీనికి సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.
పంట పొలాల నుంచి పండించిన ధాన్యాన్ని ఆరబెట్టిన తర్వాత కూడా వదలకుండా కోతులు నాశనం చేస్తుండటంతో.. నిర్మల్ జిల్లా రైతులు వినూత్నంగా ఆలోచించారు. దస్తూరాబాద్ మండలం మున్యాల్ గ్రామ రైతులు, తమ ధాన్యం రాశులపై మైకులను ఏర్పాటు చేసి.. వన్యప్రాణుల బెడదను తగ్గించుకుంటున్నారు. విరామం లేని 'శబ్ద కవచం'.. కోతులు, పందుల బెడదను తరిమేందుకు రోజంతా పొలాల్లో కాపలా కాయడం కష్టంగా మారడంతో.. రైతు ఎల్ల సుధాకర్ ఈ పద్ధతిని మొదలుపెట్టారు. ఈ చిన్న మైకులలో కుక్కలు అరిచే శబ్దాలు, మనుషుల అరుపులను రికార్డు చేసి.. విరామం లేకుండా మోగేలా ఏర్పాటు చేశారు. ఈ శబ్దాల కారణంగా పగటిపూట కోతులు, రాత్రిపూట పందులు ధాన్యం రాశుల దగ్గరకు రావడం లేదని రైతు సుధాకర్ ధృవీకరించారు.
మున్యాల్ గ్రామంలో సుమారు 30 మందికి పైగా రైతులు తమ పొలాల వద్ద ఇలాంటి చిన్న చిన్న మైక్ వ్యవస్థలను ఏర్పాటు చేసుకుని.. తమ పంటలను కాపాడుకుంటున్నారు. కోతులు, ఇతర వన్యప్రాణుల బెడదను తగ్గించడానికి ప్రపంచవ్యాప్తంగా రైతులు అనేక వినూత్న, తక్కువ ఖర్చుతో కూడిన పద్ధతులను ఉపయోగిస్తున్నారు. భారతదేశంలో కొన్ని ప్రాంతాలలో, ముఖ్యంగా కర్ణాటకలో.. రైతులు తమ పొలాల చుట్టూ, ధాన్యం నిల్వ ప్రాంతాలలో పులి బొమ్మలను లేదా పులి చారలు ఉన్న గుడ్డలను కట్టి ఉంచుతారు. ఈ బొమ్మలను చూసిన కోతులు, భయపడి పొలాల దగ్గరకు రావడం మానేస్తాయి.
ధాన్యం రాశులు లేదా పంట పొలాల మధ్యలో చిన్న అద్దాలను అమరుస్తారు. సూర్యరశ్మి ఆ అద్దాలపై పడి మెరిచినప్పుడు.. ఆ వెలుగు వన్యప్రాణులను భయపెట్టి.. అవి ఆ ప్రాంతానికి రాకుండా అడ్డుకుంటుంది. కొన్నిసార్లు.. పొలాల్లో కోతి వేషధారణ ధరించిన మనుషులను కాపలాగా ఉంచడం కూడా ఒక ప్రసిద్ధ పద్ధతి. వారు కోతులను తరిమేందుకు ప్రత్యేకంగా అరుస్తారు. ఈ పద్ధతి ఖర్చుతో కూడుకున్నదైనా, కొన్ని ప్రాంతాలలో ఇది సమర్థవంతంగా పనిచేస్తోంది.
గింజలను ప్లాస్టిక్ సీసాలలో వేసి శబ్దాలు చేసే 'రాట్చెట్' లాంటి పరికరాలను కూడా ఉపయోగిస్తారు. గాలి వీచినప్పుడు లేదా వాటిని కదిలించినప్పుడు వచ్చే శబ్దం కోతులను దూరం ఉంచుతుంది. శ్రమదోపిడీని తగ్గించి.. రైతులకు తమ పంటలను కాపాడుకోవడంలో ఎంతగానో తోడ్పడుతున్నాయి.